


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 19 జూన్ 2025

పేజీలు 8


# తొందరపడకు సుందర వదనా...




- అక్రమార్జనకు గేట్లెత్తేస్తున్న ఘనులు,,,
- పార్టీని అడ్డం పెట్టుకొని దోచుకునేందుకు పక్కా ప్రణాళికలు,,,
- ప్రభుత్వ భూములు, ఇసుక, మట్టి, పర్సంటేజీలే వారి లక్ష్యం,,,
- రోజురోజుకు పేట్రేగిపోతున్న వైనం,,
- పార్టీ కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత,,,

2లో

తొందరపడకు సుందరవదనా అంటూ అందరికీ తెలుగు తమ్ముళ్లు సలహాలు ఇస్తున్నారు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే రాత్రికి రాత్రే స్టార్ హీరో అయినట్లు గత ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో కొంతమంది అదృష్టవశాత్తు లీడర్లుగా జనంలో కొంచెం గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే అదృష్టంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని రాజకీయంగా ఎదగాలి అనుకోకుండా వారు మాత్రం అడ్డదారిలో అక్రమార్జన లక్ష్యంగా పనిచేస్తుండడంతో ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ అవినీతి కంపు ఎక్కువగా వస్తుంది,,,

## మరో మెట్టు ఎక్కిన కూటమి ప్రభుత్వం

-తల్లికి వందనంతో మారుతున్న సమీకరణాలు

-హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

-ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం

-మెల్లమెల్లగా గాడిలో పడుతున్న ప్రభుత్వం



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏ ప్రభుత్వానికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చడం, ఆ హామీలతో ప్రజలను ఆకట్టుకోవడం చాలా ముఖ్యం. అయితే గత ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ఇచ్చినా కొన్ని విషయాల లో తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వ్యతిరేకత దాల్చి ప్రభుత్వ పతనానికి దారితీసాయి. అయితే కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు కూటమి

మిగతా 2లో

## ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 లో భాగంగా ఈనెల 21న రాయచోటి మరియు జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈవో ఆర్డీలు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్ ఐ లు,మండల సర్వేయర్లు, విఆర్ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్, ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో ప్రత్యక్షంగా రెండు కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తం గా యోగా చేసి జూన్ 21న ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా, తద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజల్లోకి, మరియు ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే ఉద్దేశంతో పనిచేస్తున్నదని అన్నారు. ఇలా చేయాలంటే ప్రతి ఒక్కరూ ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే

మిగతా 2లో





## 9 నెలలుగా ఆర్వో ప్లాంట్ కార్మికులకు జీతాలు ఇవ్వని పంచాయతీ అధికారులు

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణ పంచాయతీలో పనిచేస్తున్న ఆర్వో ప్లాంట్ కార్మికులకు 9 నెలలుగా జీతాలు ఇవ్వని కారణంగా వారు వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పంచాయతీ పరిధిలో 15 వేరువేరు ప్రాంతాలలో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కొరకు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కార్మికుడికి 6000 రూపాయలు ఇచ్చుటకు పాలకవర్గం ఖరారు చేసింది. సర్పంచ్ హబీబాషా కార్మికులందరికీ ప్రతినెల పంచాయతీ నిధులనుండి జీతాలు ఇచ్చారు. గత సంవత్సరం జూన్ నెలలో పంచాయతీ కార్యదర్శిగా గురు మోహన్ బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీకి రావలసిన పాత బకాయిలను వసూలు చేయించారు. కార్మికులతో పాటు సిబ్బందికి మూడు నెలల జీతాలు ఇచ్చారు. ఆ తరువాత ఆరో ప్లాంట్ కార్మికులకు 9 నెలలు అంటే 81 లక్షల రూపాయలు వారికి ఇవ్వాల్సి ఉంది. వారు ప్రతినెల కార్యదర్శిని జీతాలు ఇవ్వమని కోరుకున్న ఆయన స్పందించలేదు అయితే ఇప్పటివరకు పంచాయతీలో సుమారు రెండు కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయి. ఆ కార్యదర్శి పట్టించుకోని కారణంగా సర్పంచ్ హబీబ్ బాషా చోరవ తీసుకొని కార్మికులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**విధంగా చూడాలని అన్నారు. యోగా సాధన చేయడం వల్ల ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢమై ఆరోగ్యవంతంగా ఉంటారు. యోగ వల్ల ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధానమంత్రి పాల్గొంటారు. ఇప్పటికే మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, అలాగే జిల్లా స్థాయిలో యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు మండల, గ్రామస్థాయిలో కొంతమంది ఉద్యోగులను గుర్తించి శిక్షణలో ఇవ్వడం జరిగిందని, ఇప్పటికే వెన్యూలను గుర్తించి యోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అలాగే వెన్యూ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని రాబోయే మూడు రోజుల్లో మున్సిపాలిటీ మండల గ్రామ స్థాయిలలో ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే ప్రతి వెన్యూ నందు 150 మందికి తగ్గకుండా చూసుకోవాలని, అలాగే ఇప్పటికే చాలామంది పేర్లు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి యోగ జరిగే ప్రదేశాన్ని, యోగ నిర్వహించే సమయాన్ని వారికి తెలియజేసే విధంగా చూడాలని అలా చేస్తే యోగ జరిగే ప్రదేశం వారికి తెలుస్తుందని జూన్ 21వ తేదీన యోగాంధ్ర-2025 ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి వీలవుతుందని అన్నారు. అలాగే జూన్ 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ఉదయం 7 గంటల నుండి 7.45 గంటల వరకు విశాఖపట్నం నందు నిర్వహించడం జరుగుతుందని అదే సమయానికి జిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కార్యక్రమం జరుగుతున్న సమయంలో కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అందరూ కవర్ అయ్యే విధంగా ఫోటోలను, వీడియోలను తీసి యాప్ నందు క్యాప్చర్ చేసుకొని కార్యక్రమం పూర్తయిన వెంటనే ఎనిమిది గంటలకల్లా ఫోటోలను, వీడియోలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జూన్ 19న హార్సిలీ హిల్స్ నందు నిర్వహించే యోగా ప్రోగ్రాంకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని మదనపల్లి సబ్ కలెక్టర్కు సూచించారు. ఈనెల 21న జరిగే యోగ కార్యక్రమానికి పట్టణ,మండల, గ్రామస్థాయిలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరిని ఆహ్వానించి పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీఓ, ఏడి సర్వే, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ ఏడి, జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## మరో మెట్టు ఎక్కిన కూటమి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపడతామని చెప్పిన ముఖ్యమైన హామీలలో తల్లికి వందనం ఒకటి. మొన్నటి వరకు ప్రతిపక్ష పార్టీ ఒంటి కాలిపై లేచి ఈ పథకం అమలుపై ప్రశ్నల వర్షం కురిపించింది. అయితే ఎప్పుడైతే తల్లికి వందనం పేరుతో ఒక కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం ను కూటమి ప్రభుత్వం తల్లుల ఖాతాలో జమ చేయడంతో ఒక్కసారిగా ఇన్ని రోజులు కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత చాలావరకు తగ్గిందని చెప్పాలి. ఎందుకంటే గత ప్రభుత్వం కేవలం ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అమ్మ ఒడి అందించేది. అయితే నేడు కూటమి ప్రభుత్వం ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం అందించుచుండడంతో తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత హామీలు భవిష్యత్తుకు ప్రమాదమే అయినా విద్యార్థులు చదువులకు ఇచ్చే ప్రోత్సాహాలు ప్రతి ఒక్కరికి అవసరమే. ప్రస్తుతం ఎక్కడ చూసినా తల్లికి వందనం పథకం ద్వారా తమ ఖాతాలో డబ్బులు పడ్డాయని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పడ్డాయని సోషల్ మీడియాలో స్వయంగా లబ్ధిదారులే చెబుతుండడంతో కూటమి ప్రభుత్వం కూడా గాడిలో పడిందనే వ్యాఖ్యలు జోరుగా వినిపిస్తున్నాయి. అలాగే ఇంకా అనర్హులుగా నమోదు కాబడిన వారు కూడా అర్హులుగా పథకం లబ్ధి పొందడానికి ప్రభుత్వం అనేక మార్గదర్శకాలను ప్రవేశపెట్టడంతో నేడు కాకపోయినా రేపు అయినా వారికి కూడా తల్లికి వందనం పథకం ద్వారా వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే పరిస్థితి ఏర్పడడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో కొంచెం సానుకూలత ఏర్పడింది. మరి భవిష్యత్తులో కూడా ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని చూస్తున్న కుటుంబ ప్రభుత్వం అవి కూడా ప్రవేశపెడితే మాత్రం ప్రభుత్వానికి మంచి పేరు రావడమే కాకుండా ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రజలే కితాబిస్తారు. రాజకీయాలలో ప్రభుత్వం ఎన్ని చేసినా ప్రతిపక్షానికి లోకువే అన్నట్లు ప్రతిపక్ష దాడులను మాత్రం అధికార పక్షం ఎదుర్కోవాల్సిన పరిస్థితి అన్ని రాష్ట్రాల్లోనే ఉంది. అయితే ప్రతిపక్షాల కంటే ప్రజల తీర్పే గొప్పది కాబట్టి ప్రజల ఆశలు ఆశయాలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తే మాత్రం కూటమి ప్రభుత్వానికి మంచి రోజులు వచ్చినట్లే,,

## మానవ జీవన విధానానికి యోగా గొప్ప ఆయుధం

**- యోగా సభలో విశ్వం విద్యాసంస్థల అధినేత ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

కురబలకోట,మేజర్ న్యూస్ : అలవాట్లు మారితే జీవితమే మారిపోతుం దని ఆరోగ్య సమస్యల నియంత్రణకు,జ్ఞాపకశక్తి ఏకాగ్రతకు యోగా మహత్తర ఆయుధంగా పనిచేస్తుందని మండలంలోని అంగళ్లులోని విశ్వం విద్యా సంస్థల చేర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక విశ్వం సీబీఎస్సీ స్కూల్లో ప్రపంచ యోగాడేని పురష్కరించుకుని విద్యార్థులు, అధ్యాపకులచే యోగాసనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యోగా మానసిక,శారీరక ఆరోగ్యాన్నిస్తుందన్నారు.చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్ జీవితం బాగుంటుందన్నారు.రోజు వారి చర్యలు,ఆలోచనా విదానం,మానసిక స్థితి అలవాట్ల ప్రభావానికి లోబడి ఉంటాయన్నారు. యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.జ్ఞాపక శక్తి,ఏకాగ్రతకు ఉపకరిస్తుందన్నారు.ఇది జీవితంలో భాగం కావాలన్నారు.



## తొందరపడకు సుందర వదనా...

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** చెట్టు పేరు చెప్పి కాయలమ్మే సామెతకు అనుబంధంగా అనేకమంది తమ లీడర్లను అడ్డం పెట్టుకొని వారి అనుచరులుగా చెప్పుకుంటూ బాగానే అడ్డదారిలో సంపాదించేందుకు రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడుతున్నారు. అయితే వీరికి పార్టీ పట్ల ప్రేమ గాని, పార్టీ అభివృద్ధి గాని ఏమాత్రం అవసరం లేదు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాలు, ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సహజ వనరులైన భూములను, ఇసుక, మట్టి, ఇతర ఆర్థిక ప్రయోజనాలు వచ్చే వేటిని వదలకుండా దోచుకునేందుకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటున్నారు. అన్నమయ్య జిల్లాలో కొన్ని నియోజకవర్గాలలో అయితే రాష్ట్రస్థాయి నేతలకు కూడా లేని గర్వం తలకెక్కి చోటామోటా నాయకులు కూడా దేశ నాయకుల ఫీల్ అవుతూ అధికారులను బెదరగొడుతూ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములను, ఇసుక క్వారీలను, చెరువు మట్టిని, ప్రభుత్వ స్థలాలను దోచేస్తున్నారు. ఒకవేళ అధికారులు ఎవరైనా చర్యలు తీసుకోవాలని వెళ్తే మాత్రం మిమ్మల్ని మేమే ఇక్కడికి రప్పించాం, మా మీద చర్యలు తీసుకునే అంత దమ్ముందా, అనుకుంటే మిమ్మల్ని ఇక్కడి నుంచి బదిలీ చేయడమే కాకుండా సస్పెండ్ చేయిస్తాం , ఉన్నతాధికారులు అందరూ మా చేతుల్లో ఉన్నారు అంటూ వెధవ బిల్డప్పులు ఇస్తూ ఇష్టారాజ్యంగా క్రింది స్థాయి అధికారులను మాట్లాడుతూ బెదిరించి దోచుకు తింటున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ప్రజలు విసిగిపోయి తమ ప్రభుత్వానికి భారీ విజయాన్ని అందించారని ఎగిరేగిరెగిరి పడుతున్న ఓటమి ప్రభుత్వ నాయకులకు, ప్రభుత్వ పెద్దలకు మరి ఒక ఏడాది కాకముందే ఇస్తారాజ్యంగా ప్రభుత్వ హెచ్చరికలను కూడా బేఖాతర్ చేస్తూ అడ్డగోలుగా కబ్జాలతో దోచుకు తినాలనుకుంటున్న మరి ఇలాంటి నాయకుల వల్ల కూటమి ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి రాబోతుందేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి అధికారులను వారి విధులు కూడా నిర్వర్తించేందుకు అడ్డుకుంటున్న బిల్డప్ బాబాయ్ ల కోసం కూటమి ప్రభుత్వం చెడ్డ పేరు తెచ్చుకుంటుందో లేక కబ్జాలు చేసే వారిని ప్రోత్సహిస్తుందో చూడాలి.

**జిల్లా ఉన్నతాధికారులు మా కనుసన్నల్లోనే,,,**

జిల్లా ఉన్నతాధికారులు మా కను సన్నల్లో ఉన్నారు, మిగిలిన వారు కూడా ఎంతో కొంత తీసుకొని తమకు సహకరించాలని, ఒకవేళ సహకరించకపోయినా మాకు పోయేదేమీ లేదని, తాము మాత్రం అనుకున్నది చేసి తీరుతామని, తమన్న అడ్డుకుంటే ఉద్యోగస్తులకు ఉద్యోగాలు ఉండవని సాక్షాత్తు పాత్రికేయుల దగ్గరే బహిరంగంగా చెబుతున్నారంటే మరి అవినీతి ఎంత బహిరంగంగా జరుగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ఇలాంటి కబ్జాకోరులకు సహకరిస్తున్న అధికారులు ఎవరు, మీరు చేస్తున్న ఆగడాలను బయట పెట్టకుండా అమ్ముడుపోతున్న వ్యక్తులు ఎవరో తెలియదు కానీ ఈయన చేసే బిల్డప్ చూస్తుంటే సాక్షాత్తు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ కూడా ఇతని ముందు దిగదుడుపే అనేలా ఉంది. మరి ఇది మంచి ప్రభుత్వం అంటూ పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని చూస్తున్న ప్రభుత్వానికి క్రింది స్థాయిలో జరుగుతున్న ఆగడాలను ఇస్తే ఇది మంచి ప్రభుత్వం అవుతుంది. ఆ కాకుండా కళ్ళు మూసుకొని పాలు తాగుతున్నామని నిర్లక్ష్యంగా వదిలేస్తే ప్రభుత్వాన్ని ముంచే పరిస్థితి దాపురిస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా క్రింది స్థాయిలో కొందరు చేస్తున్న అక్రమాలు గుర్తించి చర్యలు తీసుకోకపోతే 164 కాస్త నాలుగు ఐదు అయినా ఆశ్చర్యపోలేక్కర్లేదు.

# పొలంనేని రవి ఫిజియోథెరపీ ప్రజాసేవలో పది సంవత్సరాలు పూర్తి




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక సుగుణమ్మ వీధిలో డాక్టర్ వెంగల్ రెడ్డి హాస్పిటల్ వెనుక రవి అడ్వాన్సుడ్ ఫిజియోథెరపీ సెంటర్ 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఫిజియోథెరపీ నిర్వాహకుడు పొలంనేని రవి మా వ్యాపార అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మా ఫిజియోథెరపీ సమయం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఉంటామని అందులో భాగంగా ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా సమస్యకు తగ్గట్టు ట్రీట్మెంట్ చేస్తామని తెలిపారు. అంతేకాకుండా మా దగ్గర పక్షవాతం ,కీళ్ల నొప్పులు ,వంకర మూతి, వెన్ను నొప్పి మొదలగు సమస్యలకు ఫిజియోథెరపీ ద్వారా నయం చేస్తామని తెలిపారు.

# రైతు సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

**- మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ రెడ్డి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా నవీన్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.గతంలో మదనపల్లి మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేసిన నాగ ప్రసాద్ వాల్మీకిపురానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నవీన్ కుమార్ రెడ్డి మదనపల్లికి రావడం జరిగింది.గతంలో కూడా ఈయన మదనపల్లిలో సేవలందించి రైతులకు సుపరిచితులుగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులతో మమేకమై ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారికి సంపూర్ణ అవగాహన కల్పిస్తు వ్యవసాయ క్యాలెండర్ అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు.వ్యవసాయంలో సాగు మెళుకువలను రైతులకు అందిస్తూ వారికి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా అవగాహన తీసుకువస్తామన్నారు.సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సకాలంలో రైతులకు అవసరమైన సమాచారం అందిస్తామని వెల్లడించారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసుల దాడి హేయమైన చర్య

**- అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్ ఖండన**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విజయవాడ నగరంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠ్యపుస్తకాల అక్రమ విక్రయాలను వ్యతిరేకిస్తూ శాంతియుత నిరసన చేపట్టారు.విద్యా వ్యాపారాన్ని,విద్యార్థుల మీద మోపుతున్న ఆర్థిక భారంపై పోరాటం చేస్తూ నినాదాలు చేస్తున్న నాయకులపై పోలీసులు అసహనం వ్యక్తం చేసి,దుర్మార్గంగా దాడికి దిగారు.శాంతియుతంగా నిలిచిన నాయకులను గాయపరిచి,దుర్వినియోగ బాషాతో బెదిరింపులకు పాల్పడ్డారు.ఇది ప్రజాస్వామ్య హక్కుల మీద దాడిగా భావించాలని జిల్లా కార్యదర్శి మాధవ్ డిమాండ్ చేశారు.అలాగే ఈ ఘటనను ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ఇది విద్యా కార్పొరేట్లకు కాపలా కాస్తున్న ప్రభుత్వ,పోలీసు వ్యవస్థ అసలైన స్వరూపాన్ని బట్టబయలు చేసినందుకు ఈవిధంగా విద్యార్థి నాయకులపై దాడికి పాల్పడడం రాష్ట్ర ప్రభుత్వానికి చాలా సిగ్గుచేటన్నారు.విద్యను వ్యాపారంగా మార్చే వ్యక్తులను కాపాడుతూ,విద్యార్థుల హక్కుల కోసం పోరాడే నాయకులను అణచివేయాలనే ప్రయత్నం సాగుతోంది.ఇలా మీ లాఠీలు,తూటాలు విద్యార్థి ఉద్యమాలను ఆపలేవు,కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ దాడిపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే,రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభిస్తామని హెచ్చరిస్తున్నాము.విద్యను వ్యాపారం చేసేవారిని రక్షించే ప్రభుత్వానికి,పోలీసులకు గట్టి హెచ్చరిస్తున్నామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రబాబు పాలన అద్భుతం : ఒంటిమిట్ట ఎంపీపీ

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు పరచడంలో అద్భుతాలు సృష్టిస్తున్నారనీ, తల్లికి వందనం పథకంతో ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచారనీ, సూపర్ సిక్స్ పథకాలు అమలు పరచడంలో ప్రజల గుండెల్లో సీఎం చంద్రబాబు నాయుడు చెరగని ముద్ర వేయించుకున్నారని ఒంటిమిట్ట ఎంపీపీ గుండు లక్ష్మీదేవి ఒక ప్రకటనలో అన్నారు. త్వరలో 18 నుండి 59 సంవత్సరాల వయసు గల మహిళలకు 18 వేల రూపాయలు తొందరలో అకౌంట్లో వేస్తారని. అలాగే ఆగస్టు నెలలో ఉచిత బస్సు పథకం కూడా అమలులోకి రాబోతుందని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మహిళా పక్షపతి చంద్రబాబు నాయుడు అన్నారు.



# తోతాపురి మామిడి రకానికి సబ్సిడీ ప్రకటించిన ప్రభుత్వం

## -తోతాపురి జ్యూస్ కాయలకు ప్రభుత్వం కేజీకి రూ.4/- మద్దతు ధర



**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు ఉద్యానధికారి ఎమ్.వెంకట భాస్కర్ మండలంలోని మైసూరువారిపల్లి నందుగల మామిడి మండిలలోని తోతాపురి రకాల కొనుగోలును పరిశీలించారు. అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యాన అధికారి మాట్లాడుతూ తోతాపూరి రకానికి జ్యూస్ ఫ్యాక్టరీల వద్ద ధర తగ్గినందున, రైతులను ఆదుకొనుటకు జ్యూస్ ఫ్యాక్టరీ వారి చెల్లించే ధరకు అదనంగా ప్రభుత్వం కేజీకి రూ.4 రూపాయలు మద్దతు ధరను ప్రకటించడం జరిగిందని తెలిపారు. కావున రైతులు కాయలును మండీల ద్వారా గాని, ఎఫ్. పి.ఓ ల ద్వారా గాని అమ్మినప్పుడు అక్కడ విధుల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా తమ పేర్లను పర్మిట్ నందు నమోదు చేసుకొని , ఫ్యాక్టరీ కి తీసుకెళ్లాలి లేదా రైతులు నేరుగా పల్ప్/జ్యూస్ ఫ్యాక్టరీ దగ్గరికి తీసుకెళ్లినట్లయితే అక్కడ విధుల్లో ఉన్న రైతు సేవ కేంద్ర సిబ్బందికి తమ రీసెంట్ 1బి, ఆధార్, ఆధార్ లింక్డ్ బ్యాంకు నెంబర్ ఉన్న పత్రాలను ఇచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రైతులందరూ పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే ఫలు దఫాలుగా కోసి, ఫ్యాక్టరీ దగ్గర ముందుగానే టోకెన్ తీసుకొని కాయలును మార్కెటింగ్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం తోతాపురి రకానికి ఇచ్చే మద్దతు ధర కేజీకి రూ.4 రూపాయలు ప్రభుత్వం నుంచి నేరుగా రైతు బ్యాంక్ అకౌంట్లో జమ కావడం జరుగుతుంది. జ్యూస్ ఫ్యాక్టరీ వారు కొన్న ధరను ఫ్యాక్టరీ వారు నేరుగా రైతుకు చెల్లించడం జరుగుతుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. రైతులు వివరాల కోసం రైతు సేవ కేంద్ర సిబ్బందినీ లేదా ఉద్యాన అధికారులను సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండి వ్యాపారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## మదనపల్లెలో.....

**- రైతులకి ఒక కేజీకి రూ.4 ప్రోత్సాహకం**

**- జిల్లా ఉద్యాన అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిణి వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తోతాపురి మామిడి రకానికి ప్రభుత్వం మద్దతు ప్రకటించిందని,మామిడి రైతులకి ఒక కేజీకి రూ.4 ప్రోత్సహకం అందజేస్తున్నట్లు జిల్లా ఉద్యాన అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిణి పేర్కొన్నారు.బుధవారం మదనపల్లి పట్టణంలోని మామిడి మండీలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ తోతపురి మామిడికాయలను తోటలలో దించిన తర్వాత మనకి దగ్గర్లో ఉన్న జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ లేదా పక్క జిల్లాల జ్యూస్ ఫ్యాక్టరీకి కానీ పంపిస్తే వారికి కేజీకి నాలుగు రూపాయలు ప్రభుత్వము సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఈ మద్దతుని ఆగస్టు వరకు కూడా కొనసాగిస్తుందని,కావున రైతులు ఎవరు తొందరపడి పక్వానికి రాని కాయలు కోయవద్దని,కేవలం పక్వానికి వచ్చిన కాయను మాత్రమే పలు దఫాలుగా కోయాలని సూచించారు.మొత్తం కాయలు ఒకటేసారి కోయడం వలన జ్యూస్ ఫ్యాక్టరీ దగ్గర రద్దీ పెరిగి కాయలు దించుకోడానికి పట్టే సమయం ఎక్కువ అవుతుందన్నారు.కనుక రైతులు సహకరించ వలసిందిగా తెలియజేస్తున్నామన్నారు.రైతు డైరెక్టుగా ఫ్యాక్టరీకికాని లేదా మండి దగ్గరకు కానీ,ఎఫ్.పి.ఓ వద్దకు కానీ కాయలను తీసుకెళ్లినప్పుడు రైతు తనకి సంబంధించిన ఇటీవల తీసిన 1బి,ఆధార్,ఆధార్ లింక్డ్ బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో వెళ్ళాలన్నారు.అక్కడ విధుల్లో ఉన్న అధికారుల (రెవిన్యూ మరియు అగ్రికల్చర్/హార్టికల్చర్ సహాయకులు) దగ్గర రైతు వివరాలు నమోదు చేయించుకోవాలని,అదేవిధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం వారు కూడా రైతు వివరాలు,పంట వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుంది.ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ప్రభుత్వం విడుదల చేసినపుడు నేరుగా రైతు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ కాయలు కోసే ముందే వారికీ అనుకూలమైన ఫ్యాక్టరీ/మండి యాజమాన్యంతో ఒకసారి మాట్లాడి,జ్యూస్ ఫ్యాక్టరీ దగ్గర రద్దీ తెలుసుకొని కాయలను కోయడం వలన రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఉండటం జరుగుతుందన్నారు.ఇంకా ఏదైనా సమాచారం కోసం మీ గ్రామంలో గల రైతు సేవా కేంద్రాలలో కానీ లేదా ఉద్యాన అధికారులని కానీ సంప్రదించి మీ సందేహాలని నివృత్తి చేసుకొని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తోతాపురి రైతు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి,ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయుడు సీఎం కావడం అందరి అదృష్టం : షేక్ షఫీ ఉల్లాసాహెబ్

**పీలేరు మేజర్ న్యూస్:**నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం అందరి అదృష్టమని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి అందరి సంక్షేమాన్ని కోరుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు అన్నదాత పారిశ్రామికవేత్త షేక్ షఫీ ఉల్లా బుధవారం తెలిపారు. గత ప్రభుత్వం పెన్షన్లు 3000 ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు చంద్రబాబు ?4,000 ఇస్తున్నారు దీపం పథకం కింద రెండు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేశారు. రేషన్ షాపులలో పాత పద్ధతినే అమలు చేశారు. మసీదులలో మోజోన్లకు దేవాలయాలలోని అర్చకులకు, ఇమామ్లకు వేతనాలు పెంచారు. నిరుద్యోగాన్ని తొలగించుటకు 16347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15000 రూపాయలు మేర 68745 కోట్ల రూపాయలను తల్లుల పేరిట జమ చేశారు. తల్లులందరూ సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. తాకట్టు పెట్టిన వస్తువులను విడిపించుకున్నారు. మరి కొంతమంది వారి బిడ్డల భవిష్యత్తు కోసం బ్యాంకులలోనే ఉంచారు. కొత్త బట్టలు కొనుగోలు చేశారు. చిన్నచిన్న అప్పులు తీర్చుకున్నారు. మహిళలు మరింత ఆర్థికంగా ఎదుగుటకు లక్ష కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు వారికి 90 రోజుల శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇస్తున్నారు. పునరుద్ధరణ అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ మత్స్యకారులకు నిషేధ కాల భృతి కింద 20 వేల రూపాయలు మంజూరు చేశారు. 90 శాతం సబ్సిడీతో ఇరిగేషన్ పరికరాలు మంజూరు చేశారు. గ్రామీణ యువతకు పారిశ్రామికవేత్తలుగా చేయుటకు విదేశాల నుండి పెట్టుబడిదారులను రప్పించారు . రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండుటకు ఎన్టీఆర్ వైద్యం , యోగాసనాలు చేయిస్తున్నారు. 2012లో కియా మోటార్స్, అనంతపురం జిల్లాలో కార్ మోటార్స్ ఉత్పత్తి చేయించారు. వచ్చే ఐదు సంవత్సరాల లోపల ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చే సూచనలు కచ్చితంగా కనిపిస్తున్నాయని భవిష్యత్తు కళ్ళకు కనబడు తున్నదని ఆయన తెలిపారు.



# పాడి పరిశ్రమలతోనే కుటుంబం ఆర్థికంగా మెరుగుపడుతుంది



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరవల్లి మండలం పాడి పరిశ్రమలతోనే రైతుల కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడతాయని అన్నమయ్య జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలను పరిశీలించారు. అక్కడ పాడి ఆవుల రైతులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమలతో, పాడావుల పెంపకంతో ,పాడే ఆవుల పోషణతో, పేద రైతులు, పేద ప్రజలు ఆర్థికంగా మెరుగుపర్చడానికి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. అదేవిధంగా పాడావులకు ముందు జాగ్రత్త చర్యలుగా రైతులు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. అందుకు అన్నమయ్య జిల్లాలో ఎక్కడ పశు వైద్యశాలలో టీకాల కొరతలేకుండా చూస్తున్నామన్నారు. పశు వైద్య సిబ్బంది ద్వారా పశువులకు ఎటువంటి జబ్బులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా గ్రామాలలో టీకాలు వేయించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం వర్షం మీద ఆధారపడి బ్రతికే రైతులు ప్రస్తుతం సకాలంలో వర్షాలు పడక ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాక ఆర్థికంగా కుటుంబ జీవన కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని చెప్పారు. అటువంటి రైతులు పాడి పరిశ్రమలు నిర్మించుకొని పాడావుల ద్వారా పాలు అమ్ముకొని ఆర్థికంగా మెరుగుపడి జీవనం సాగించవచ్చునని తెలిపారు. అదే విధంగా గొర్రెలు మేకలు మేపుకొని ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ముఖ్యంగా పశువులకు మేకలకు గొర్రెలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రమాదముల ద్వారా ద్వారాగానిఆరోగ్యంబాగాలేక పశువులు గొర్రెలు మరణించి నట్లయితే ఇన్సూరెన్స్ ద్వారా ఆ రైతుకు డబ్బులు వస్తాయని చెప్పారు. పతి రైతు నాటు జాతి పసుపుకు ఒక్కొక్క ఆవుకు 150 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ పొందాలన్నారు. అలా ఒక్కొక్క రైతు పది ఆవులకు ఒకే రైతు పేరు మీద ఇన్సూరెన్స్ చేసుకోవచ్చన్నారు. కంకర జాతి పశువుకు 300 రూపాయలు ఇన్సూరెన్స్ చేసుకోవాలని చెప్పారు. మరియు గొర్రెలకు మేకలకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందన్నారు, ఒక్కొక్క రైతు 100 గొర్రెలకు, మేకలకు ఇన్సూరెన్స్ చేసుకోవచ్చన్నారు , ఒక్కొక్క , మేకకు గొర్రెకు 70 రూపాయలు చెల్లిస్తే చాలు అన్నారు. ఈ విధంగా ప్రతి రైతు ఇన్సూరెన్స్ తప్పనిసరి అని తెలిపారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ నాగరాజు బదిలీ మీద చిన్నమండలం వెళ్లడం జరిగింది. చిన్నమండలంలో పనిచేస్తున్న డాక్టర్ గణేష్ వీరబల్లికు బదిలీ బదిలీపైన రావడం జరిగింది. ఈ విధంగా , సిబ్బంది కూడా బదిలీ అయ్యారు. వీరికి జెడి సాలవాలతో పూలదండలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి మాల కొండయ్య , ఏడీలు విజయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి డాక్టర్లు రవికుమార్, నాగరాజు, గణేష్, పశు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం దేశచరిత్రలో సరికొత్త అధ్యాయం

– ఏపీ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం పథకం దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమని,ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నాడని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో కలిసి తల్లికి వందనం విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు.ఏడాది కాలంలోనే పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు,తల్లికి వందనం,మెగా డీఎస్సీ వంటి హామీలను అమలు చేసి ప్రజల చేత ప్రశంసలు అందుకుంటుం దోన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటిలోని ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి అమలు చేస్తే ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటిలో ఎంతమంది ఉంటే ఎం తమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించారని కొని యాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే వైసిపి నాయకులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా మన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని సర్వనా శనం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితులను చక్కదిద్దుతున్నారని ప్రశంసించారు.ఇక మదనపల్లి నియోజకవర్గంలో ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామ న్నారు. మరీ ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నా మన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తు న్నామని,ఇదే స్ఫూర్తితో పనిచేసి మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కూటమి నాయకులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పంపిణి చేసిన యల్లటూరు శివరామరాజు





**రాజంపేట ,మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని జెట్పీ గర్ల్స్ హై స్కూల్లోని బాలికలకు సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పంపిణి కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పాల్గొని కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శివ రామరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలు ఫలితాలు సాధిస్తున్నాయని దానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాఠశాలలకు కావలసిన అన్ని వసతులను సమకూరుస్తుందని ,సర్వేపల్లి విద్యామిత్ర కార్యక్రమానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరును పెట్టడం ద్వారా రాజకీయాలకు అతీతంగా దేశనాయకులను గౌరవించే విధంగా ఈ కార్యక్రమం ఉందని పేర్కొన్నారు.గవర్నమెంట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించడం ద్వారా పిల్లల్లో మెరుగైన ఆలోచనలు కలుగజేసే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పట్టణ నాయకులు మావిళ్ళ రవి , మండల నాయకులు కోలాటం హరికృష్ణ , లక్ష్మీపతి రాజు, పలుకూరి శంకర్ , నారదాసు రామచంద్ర , తోట సురేష్, రాజంగారి సూర్య నారాయణ , పూల లక్ష్మి నరసయ్య , గూడూరు శ్రీనివాసులు, శివ శంకర్ రాజు, గాజుల కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఎంఈఓ రమాదేవి శ్రీనివాసులు – రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ




**సంబేపల్లి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశా లల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్య మైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని ఎంఈఓ రమాదేవి తెలిపారు. బుధవారం సంబేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో, పాలెం గడ్డ పాపన్న గారి పల్లి పాఠశాల లో స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రాజుతోకలసిసర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు అందజేశారు . ఈ సందర్భంగా ఎంఈఓ లు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థులకు ఏకరూప దుస్తులు, స్కూల్ బ్యాగు, పుస్తకములు, బెల్టులు . షూలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు.ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15000 రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి ఇంటికి వెళ్లి వారి పిల్లలనుప్రభుత్వ బడుల్లో చేర్చేలా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి వారి పిల్లలను ప్రభుత్వ బడిలో చర్చేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులువెంకటయ్య,రెడ్డప్పరెడ్డి ఉపాధ్యాయులురామాంజులురెడ్డన్న జయమ్మ నాగేశ్వరనాయక్,నాగిరెడ్డి, అన్నయ్య, శ్రీకాంత్ విద్యార్థులతల్లిదండ్రులుపాల్గొన్నారు.

# అడవి పందులు వేటగాళ్లు అరెస్ట్



**వీరబల్లి, మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సానిపాయ రేంజి అధికారి వై. సి. రెడ్డికి అందిన రహస్య సమాచారము మేరకు సానిపాయ బీట్ లోని యర్రచెను ప్రదేశం నుంచి రెండు అడవి పందులను చంపి రాయచోటి వైపు తీసుకువస్తున్నారని తెలిసి సానిపాయ చెక్ పోస్టు దగ్గర తనిఖీ చేపట్టగా ఒక ద్విచక్ర వాహనం ఇద్దరు నక్క నాగరాజు,జగన్నాథం బాలు రెండు అడవి పందులను చంపి తెస్తుండగా పట్టి రిమాండు కు పంపడమైనది. అని ఎర్ర చందనం అక్రమ రవాణా అడవి జంతువుల పరిరక్షణ కోసం గట్టి నిఘా ఉంచాము అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సానిపాయ రేంజ్ ఆఫీసర్ వై సి రెడ్డి తెలియజేశారు. ఈకేసులోసానిపాయ , జాండ్రపెంట బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట తాలూకా నాన్ గెజిటెడ్ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ శెట్టెం వెంకట రమణ రాజంపేట తహసీల్దార్ కార్యాలయంనందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న మణి మరియు అతని భార్య రోడ్ ప్రమాదంలో ఇరువురు పెద్ద ప్రమాదానికి గురి అయ్యారు. ప్రసూతం వారు తిరుపతి హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారు. వారికి ప్రెసిడెంట్ వ్యక్తిగతంగా పదివేల రూపాయలను రాజంపేట తహసీల్దార్ ద్వారా ఇవ్వడం జరిగినది. కావున సహచర ఉద్యోగులను కోరడం ఏమనగా వారి ట్రీట్మెంట్ నిమిత్తం తగు సహాయం చేయవలసినది కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ మరియు ఉద్యోగ నాయకులు కుమార స్వామి, సదక్ బాషా, మణికంఠ, రమణారావు, రాఘవులు మరియు తదితరుల ఉద్యగులు పాల్గొన్నారు.



# డైట్ పరిశోధనా పాఠశాలగా మోటకట్ల హైస్కూల్




## డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు వెల్లడి

**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలం లోని మోటకట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ను డైట్ పరిశోధన పాఠశాల గా తీసుకొని విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందిస్తున్నామని డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు తెలిపారు. బుధవారం మోటకట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా విధానాలను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వినూత్న పద్ధతితో బోధన చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఆధునిక బోధనా పద్ధతులను ఇక్కడ అమలు చేయడం జరుగుతుంద న్నారు. విద్యార్థులలో మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించేందుకు డైట్ అధ్యాపక బృందం తమ సహకారాన్ని అందజేయడం జరుగుతుంద న్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించేటప్పుడు శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలలోని కఠిన భావనలను డిజిటల్ విధానంలో బోధించడం ద్వారా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించ వచ్చన్నారు.

మోటకట్ల హైస్కూల్ ను దత్తత తీసుకున్న మడితాటి నరసింహారెడ్డి : ఈ సందర్భంగా డైట్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ మోటకట్ల హైస్కూల్ ను దత్తత తీసుకుని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ బోధనా విధానాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. విద్యను అందించడంలో రోల్ మోడల్ గా మోటకట్ల పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య కోసం పరిసర ప్రాంత తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ, డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు చిదంబరరెడ్డి, నాగేశ్వర్ నాయక్, భాస్కర్, బిఎస్ పద్మావతి, నరసింహులు,వేణుమాధవరాజు,ప్రసాదరాజుతదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి నిదర్శనం మోడీ పాలన




## పోతుగుంట రమేష్ నాయుడు

**మదనపల్లి, మేజర్‌న్యూస్ :** వికసిత భారత దేశపు అమృతకాలం సేవ పరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన సందర్భంగా మదనపల్లి రూరల్ గ్రామ సభ భయ్యా రెడ్డి కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశంలో 81 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత బియ్యం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్లు మరియు రాష్ట్రంలో 24 లక్షల ఇల్లు మంజూరు చేయబడ్డాయి హార్గర్ జల్ యోజన పథకం ద్వారా దేశంలో 15 కోట్లకు పైగా మరియు రాష్ట్రంలో 40 లక్షలకు పైగా గ్రామీణ గృహాలకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేశారని అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా దేశంలో 51 కోట్లకు పైగా రాష్ట్రంలో మూడు కోట్లకు పైగా ప్రజలు భీమా సౌకర్యం పొందారని అలాగే చిన్న వ్యాపారం చేసే వ్యాపారస్తులకు సాయంగా పీఎం స్వనిధి యువజన పథకం ద్వారా దేశంలో 68 లక్షల పైగా రాష్ట్రంలో నాలుగు లక్షల పైగా వీధి వ్యాపారులకు ఆర్థిక సాయం అందించారు. అలాగే పప్పు ధాన్యాలు మరియు నూనె గింజలు కనీస మతద్దర పెంచడం జరిగింది ఆహార ప్రాసెసింగ్ సామర్థ్యం 20042 లక్షల టన్నులకు పెరిగింది. మరియు ఎగుమతులు ఐదు బిలియన్ డాలర్ల నుంచి 9 పిల్లలను డాలర్లకు పెరిగాయి ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి ద్వారా రైతులకు 6000 ఆర్థిక సాయం అసలు బీమా యోజన ద్వారా పంటల బీమా క్లైమ్లు చెల్లింపు కిసాన్ క్రెడిట్ కార్డులు అలాగే మెగా ఫుడ్ పార్కుల సంఖ్య పెంచడం జరిగిందని, జాతీయ రహదారులు పరిశ్రమల స్థాపన మేకిన్ ఇండియా ద్వారా అలాగే దేశం శాస్త్ర, సేవా అణు రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగడం చాలా గర్వకారణం. అవినీతి రహిత పరిపాలన సాగిస్తున్న ప్రధానమంత్రి మోడీ పరిపాలన స్వాగతిస్తూ ప్రజలు పథకాలు వినియోగించుకొని వికసిత భారత్ దేశంగా 2047 చేరుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం మదనపల్లె రూరల్ మండలం 1 అధ్యక్షులు తరిగొండ రమణా రెడ్డి. పాల్గొన్నవారు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్. జిల్లా ఉపాధ్యక్షులు పులి నరేంద్ర కుమార్‌రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, భువనేశ్వరి సత్య, మఠం కిరణ్, శ్రీకాంత్, క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

## – బీజేపీ నంద్యాల నియోజకవర్గం ఇన్చార్జి పోతుకుంట రమేష్ – మదనపల్లెలో వికసిత్ సంకల్ప్ భారత్ సభ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నంద్యాల నియోజకవర్గం ఇన్చార్జి పోతుకుంట రమేష్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి మండలం,పొన్నీటిపాళ్యం పంచాయతీ,బయ్యారెడ్డి కాలనీ నందు వికసిత్ సంకల్ప్ భారత్ సభ జరిగింది. సభకు పోతుకుంట రమేష్ హాజరు కాగా ఓసూరి కిరణ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పోతుకుంట రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ 11 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి,సంక్షేమం సుభిక్షంగా ఉన్న పాలనను ప్రజలు గమనించాలన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. 2047 వికసిత్ భారత్,వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సదస్సుకు కాలనీ నుండి, మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. వర్షం పడుతున్నప్పటికీ ప్రజలు సంకల్పంతో నిలబడి ప్రతిజ్ఞ చేశారు. తరిగొండ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు అతిథులుగా మాజీ సెక్రటరీ పులి నరేంద్ర రెడ్డి,అసెంబ్లీ కరీంనగర్ భగవాన్,కృష్ణప్ప,రామసముద్రం మండల అధ్యక్షుడు ఆనంద నాయుడు,సీనియర్ నాయకులు భువనేశ్వరి సత్య,ఎస్టి మోర్చా జిల్లా సెక్రెటరీ పిల్లస్వామి నాయక్,మఠం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21వ తేదీ జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాయింట్, కలెక్టర్ల ఆదేశాల మేరకు జూమ్ మీటింగ్లో పాల్గొని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజులగా ప్రతి గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జూన్ 21న జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో యువత మహిళలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాల్సిన బాధ్యత మన0దరిపై ఉందన్నారు. జూన్ 21 విశాఖపట్నంలో7.5 లక్షల మందితో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని అందులో భాగస్వాములవాలన్నారు. శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. జూన్21వతేదీ ప్రతి గ్రామ పంచాయతీ లో యోగాంధ్ర కార్యక్ర మం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్వేపల్లి విద్యా మిత్ర కిట్లు పంపిణీ



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోవిద్యార్థులకు హైస్కూల్ కమిటీ చైర్మన్ ఉపేంద్ర, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్వేపల్లి విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా మండలవిద్యాశాఖ అధికారులు 1.నాగయ్య, 2 అనంత కృష్ణయ్య పాల్గొన్నారు. నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి విద్యా శాఖ అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్వేపల్లి విద్య మిత్ర కిట్లు బ్యాగ్ లు, పుస్తకాలు అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు చాల బాగున్నాయి. అని వారు అన్నారు. నాణ్యతలోకూటమిప్రభుత్వం ఎక్కడ రాజీ పడకుండా ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంతమందిచదువుకుంటేఅందరికి రు. 15, 000ఇవ్వడంతోవిద్యార్థులకు,వాల తల్లిదండ్రుల ఆనందం అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్ర మంలో హైస్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థిను విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు..

## ఎస్సై నరసింహుడు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు భద్రతపై అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై నరసింహుడు వాహనదా రులకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదా రులు రోడ్డు దాటే ముందు ఇరువైపులా చూసి రోడ్డు దాటాలని,ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్,వెహికల్ రికార్డ్సుఉంచుకోవాలని,కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్,తప్పకుండా పెట్టుకోవాలని,ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ రాదని,సౌండ్ బాక్సులు పెట్టుకొని వాహ నాలు నడపకూడదని,మద్యం సేవించి వాహ నం నడిపిన,మైనర్లు వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమం లో,సిబ్బంది నాగిన్, సాంబా పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన సదస్సు

– హాజరైన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోవింద్ రెడ్డి




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పిఎన్ఆర్ కళ్యాణ మండపం నందు ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ములకల చెరువుడిప్యూటీఎగ్జిక్యూట్ఇంజనీర్‌గోవింద్‌రెడ్డిముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి,బిసిలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోంద న్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి ఇళ్లపైనే సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అధికంగా మొత్తంలో సబ్సిడీ ఇస్తోందని ఓబీసీలు సైతం ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. కావునఈఅవకాశాన్నిమండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో పెద్దతిప్పసముద్రం మరియు బి.కొత్తకోట మండలాల ఏఈ గిరిధర్ రెడ్డి లైన్ మ్యాన్లు,రైతులు,సోలార్ కావాల్సిన వారు పాల్గొన్నారు.



# ములకలచెరువు మండల వ్యవసాయ శాఖ అధికారిగా స్రవంతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల వ్యవసాయ అధికారిగా స్రవంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వీఏఏలు, వీహెచ్ఏలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తనకు చెప్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కాగా ఇక్కడ పని చేస్తున్నా లీలా కుమారి బదిలీపై వెళ్లడంతో స్రవంతి ఇక్కడికి వచ్చారు. ఈ సమావేశంలో సిబ్బంది ఆంజనేయులు, సోమశేఖర్ రెడ్డి, విద్యాసాగర్, దినేష్‌రాజు,రమీజా, లక్ష్మీపార్వతి, మహేశ్వరి,లతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కోనేరు విజయమ్మ మృతికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కోడూరు టౌన్ వైయస్సార్ కార్యాలయం ఏరియా వార్డు సభ్యులు కోనేరు శ్రీనివాస్ వదిన కీర్తిశేషురాలు కోనేరు విజయమ్మ అనారోగ్యంతో మృతి ఆమె భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పిస్తున్న కోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర రంగనాయకులపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ యనమల రత్నయ్య తన్నీరు ఆంజనేయులు ఎంపిటిసి మొదలగువారు పాల్గొన్నారు.



# పిల్లల విద్యాభివృద్ధికి దాతల సహకారం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** కె.వి.పల్లి మండలం జి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల యందు చదువుతున్న పేద విద్యార్థులకు తమవంతు సహకారంగా ఎంపీటీసీ సూర్య నారాయణ రెడ్డి మరియు యల్లారెడ్డి దయార్థ హృదయంతో 7000/- విలువ కలిగి నటువంటి నొట్ బుక్స్ మరియు పెన్నులు పలకలను తీసి ఇవ్వడంజరిగింది.వారు మాట్లాడుతూ పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారులు పి.రెడ్డి బాష మరియు సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలు బాగా చదువుకుని ఎదగాలని, ప్రయోజకులు కావాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారని అలాంటి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధిలో భాగస్వాములైతే ప్రాథమిక విద్య అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమే గాక విద్యా ప్రమాణాలు మెరుగవుతాయి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ పాఠశాలలన్నింటికి సరైన వసతి సౌకర్యాలు, భౌతిక వసతులు, బోధనా సిబ్బంది ఉండేలా చూసే బాధ్యత ప్రభుత్వానిదైతే పిల్లలందర్నీ బడిలో చేర్చి చదివించే బాధ్యత మనందరిది. పిల్లలను సక్రమంగా బడికి పంపే బాధ్యత తల్లి తండ్రులదని అన్నారు.అనంతరం ఈ పాఠశాలలో ప్రధనోపాధ్యాయురాలుగా పనిచేసి బదిలీ పై వెళ్లిన నాగమ్మ గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.ఆర్. సి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయురాలు బేబీ ప్రసన్న లక్ష్మీ, గ్రామ సర్పంచ్ రెడ్డయ్య ,పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మహేశ్వరి మరియు తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమాచారం అడిగిన వారిపై డిజిటల్ అసిస్టెంట్ విచక్షణా రహిత దాడి

– బాధితులను ప్రభుత్వాసుపత్రికి తరలింపు – డిజిటల్ అసిస్టెంటుపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకంపై సమాచారం అడిగిన వారిపై మరియు ఎల్పీ నెంబర్లు విషయం అడిగిన వారిపై డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం, గుమ్మ సముద్రం గ్రామంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితులు తెలిపిన వివరాలు.ఒడిగిలవారిపల్లికి చెందిన నాగభూషణం, అనురాధ,శంకరప్ప తదితరులు గుమ్మసముద్రంలోని సచివాలయానికి వెళ్లి తల్లికి వందనం డబ్బు పడిందా,లేదా అని వివరాలు తెలుసుకోవడానికి వెళ్లింది.డబ్బు పడిందా లేదా అని మాట్లాడడంతో మరో వ్యక్తి రీసర్వేలో ఎల్పీ నెంబర్లు విషయంలో అధిక మొత్తం తీసుకుంటూ కూడా పనులు చేయలేదని అడగడంతో ఆగ్రహించిన సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దాడి చేసి ముగ్గురిని గాయపరిచాడు.గాయపడ్డ వారిలో ఒడిగిలవారి పల్లెకు చెందిన నాగభూషణం, అనురాధ, శంకరప్పలు ఉన్నారు.బాధితులను బి.కొత్తకోట 108 సిబ్బంది వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై పోలీస్ స్టేషనులో గాయపడ్డ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.గతంలో పెద్దతిప్పసముద్రం మండలంలో డిజిటల్ అసిస్టెంటుగా విధులు నిర్వహించిన బాబా ఫక్రుద్దీన్ పలువురుపై దురుసుగా ప్రవర్తించి పలుమార్లు సస్పెండ్ అయ్యాడని,అప్పటి వైసీపీ ప్రభుత్వంలో తన పలుకుబడితో తిరిగి ఉద్యోగంలో



చేరాడు.ఈ విషయంపై సంఘటనా స్థలంలోకి వచ్చినఏఎస్ఐభాస్కర్‌నాయక్‌డిజిటల్ అసిస్టెంటుతో మాట్లాడుతూ ఇంకా కూడా నువ్వు మారలేదని గతంలో పీటీఎం మండలంలో నీ ప్రవర్తన ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని,ప్రత్యేకంగా చూసిన వాడిని మరల ఇక్కడ ప్రజలపై దాడి చేస్తావా అని నిలదీశారు.సమాచారం అడిగిన ప్రజలపై దాడి చేసిన డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ ను సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేడే గంగమ్మ తల్లి జాతరకు భారీ ఏర్పాట్లు : సిఐ వెంకటేశ్వర్లు

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం గాదెల గ్రామంలో గంగమ్మ తల్లి జాతరలో భారీ బందోబస్తులతో ఏర్పాటు చేసి జాతరను కొనసాగిస్తున్న రైల్వే కోడూర్ సిఐ వెంకటేశ్వర్లు వారి సిబ్బందితో అన్ని విధాల ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గంగమ్మ తల్లి జాతర మంగళవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు ఈ జాతర కొనసాగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. గురువారం ఉదయాన్నే ఏకువ జాము నుండి పోతులను బలిస్తూ పూజల కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అంతేకాకుండా గంగమ్మ తల్లిని దర్శించుకోవచ్చునని, నియోజకవర్గంలోని మండలాలు నుంచి వచ్చిన భక్తులకు



ఇక్కడ అన్నదాన కార్యక్రమం ప్రత్యేకముగా ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి ఇంట జాతరను చేసుకున్న అనంతరం ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేసి గాదెల గ్రామానికి తల్లెం వారి పల్లి కొత్తపల్లి దళితవాడ గ్రామాల్లో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు పెద్దలు తెలియజేశారు. అంతేకాకుండా బుధవారం ఉదయం నుండి ప్రతి గ్రామంలోనూ అనగా తల్లం వారి పల్లి గాదెల కొత్తపల్లి తల్లెం వారి పల్లి దళితువాడ పరిసర గ్రామాలలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పోతులను ఇంటింటా ఊరేగిస్తూ ప్రతి ఇంట నైవేద్యం తీసుకొని ఊరోగించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది , రైల్వే కోడూరు రూరల్ సిఐ వెంకటేశ్వర్లుతో పాటు ఓబులవారిపల్లి పోలీస్ సిబ్బంది ఎస్సై మహేష్ బాబు అధికారులు తదితరులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి : పోస్టర్స్ ఆవిష్కరణ



**రాజంపేట మేజర్‌న్యూస్:** 2025 జూన్ 27-30 కోజికోడ్, కేరళరాజంపేట పట్టణం ప్రభుత్వ ఐటిఐ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తి, అమరవీరుల వారసత్వంతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ.) అధ్యయనం- పోరాటం నినాదంతో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో 1970లో ఏర్పడింది. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంగా అలుపెరుగని పోరాట ప్రయాణంలో 55 వసంతాలు పూర్తి చేసుకుంది. దేశంలోనే 50 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉంది. అందరికీ విద్య-ఉపాధి అందాలని కోరుతున్నది. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకై జూన్ 27 నుండి 30 వ తేదీ వరకూ ఉద్యమాల గడ్డ కేరళలో ఎస్.ఎఫ్.ఐ. అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు రాష్ట్రం నుండి 104 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్నా విద్య అందని ద్రాక్షాగా మారింది. ప్రస్తుతం సమాజంలో ఎన్ని అసమానతలు అంతరాలు ఉన్నాయో అన్నింటిని నేటి విద్యారంగం కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది. విద్యపై ప్రభుత్వాలు తమ భాధ్యతను మరిచి కార్పోరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యపై సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నారు.విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో కార్పోరేటీకరణ, కషాయికరణ, కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నది. పాఠ్య పుస్తకాల్లో చరిత్రను వక్రీకరిస్తున్నారు. స్వాతంత్ర సమరయోధులు మహా నాయకులు, దేశభక్తుల చరిత్రను వక్రీకరిస్తున్నారు. సోషలిజం, లౌకికవాదం అంశాలను రాజ్యాంగం నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. గత కాంగ్రెస్ హయాంలో రాజ్యాంగం 42వ సవరణ ద్వారా ఉన్నత విద్యను రాష్ట్ర జాబితా నుండి ఉమ్మడి జాబితాకి బదిలీ చేశారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ఉమ్మడి జాబితా లో ఉన్నత విద్యను కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకుంటుంది. ఇది పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్రాల హక్కులను కాలరాయడమే కాకుండా ఇది పూర్తిగా ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ మూల సూత్రాలను బలహీనపరుస్తున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతుంది, ఈ ఎస్ఈపిని తమిళనాడు, కేరళ రాష్ట్రాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. అందువలన ఈ రాష్ట్రాలపైన ఆర్థికంగా వివక్షతను చూపుతుంది. ఎన్ఏపిలో భాగంగా నాలుగేళ్ళ డిగ్రీ, ఇంటర్న్షిప్పు అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా దీనిని అమలు చేస్తున్నారు. ఏ సంవత్సరంలో పాస్ అయిన విద్యార్థి బడిమధ్యలో మానేసేందుకు మార్గం సుగుమం చేసారు. దీనితో డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉంది. ఆన్లైన్ విద్యను ప్రోత్సహిస్తున్నారు. విసి నియామకాల్లో యూజిసి నూతన మార్గదర్శకాలు వెల్లడించింది. వైస్-ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు అధిక అధికారాన్ని అందిస్తుంది. రాష్ట్రాల పాత్రను నామమాత్రం చేస్తున్నారు. నాన్ ఎకడమిక్ వ్యక్తులను నియమించనున్నారు. ఏంజెల్ లేదా వెంచర్ ఫండ్స్ పేరుతో వివిధ ప్రైవేట్ వ్యక్తులకు మార్గం సుగమం చేస్తుంది. ఉన్నత విద్యా వ్యవస్థను మార్కెట్ సరుకుగా మారుస్తున్నారు. కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తున్నారు. విద్యారంగ సమస్యలపై పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తున్నది ఎస్ఎఫ్ఐ కరోన విపత్తు సమయంలో ముందుండి సేవలందిచారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. విద్యార్థుల్లో పెరుగుతున్నడ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేస్తుంది. ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన భాధ్యతను గుర్తుచేస్తున్నది, మోడల్ పరీక్షలు, కోచింగ్ సెంటర్లు, ఉచిత ట్యూషన్ కేంద్రాలుఏర్పాటుచేస్తూవిద్యార్థులకుసేవలను అందిస్తుంది ఎస్ఎఫ్ఐ అన్నారు..ఈ పోస్టర్ ఆవిష్కరనా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదనమోహన్, రాజంపేట ఎస్ఎఫ్ఐ నాయకులుఅశోక్, నవీన్, రామ్ చరణ్ , మనోజ్,విష్ణు, బాలాజీ గురుతేజ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా నక్కలదిన్నె గంగమ్మ జాతర

- హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ - ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నక్కలదిన్నె నందు వెలసిన గ్రామదేవత శ్రీ గంగమ్మ తల్లి జాతర బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ జాతరకు మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ముందుగా స్థానిక కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహమ్మదుకు ఘన స్వాగతం పలికారు.గంగమ్మ జాతరలో నిస్సార్ అహ్మద్ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు .ముందుగా తాండా ప్రజల ఆరాధ్య దైవం సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అక్కడి నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి గంగమ్మ దర్శనం చేసుకున్నారు. అనంతరం కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఈశ్వర్ నాయక్ ఇంట విందు భోజనం చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలతో కలివిడిగా మాట్లాడారు.ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపైప్రజలలోఎలాంటిస్పందనవుంది,పథకాలుఅమలులో జగన్మోహన్ రెడ్డి,చంద్రబాబునాయుడు మధ్య ప్రజలలో ఎలాంటి చర్చలు జరుగుతున్నాయో ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,అమరేంద్రనాయక్,మంజుల,హరీష్‌నాయక్,స్వామి నాయక్, కాలేషా,రాఘవ నాయక్,మహేష్ నాయక్,కొత్తపల్లె మహేష్ బాబు, జబివుల్లా,చరణ్,శ్రీకాంత్,చెన్నా,మహేష్‌గ్రానైట్,అబ్దుల్లా, సాదిక్, యాసిన్, నాగమణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 30లోపు పెండింగ్ ఈకేవైసిని పూర్తి చేయాలి

- 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దకే పంపిణీ చేయాలి - రేషన్ డీలర్లకు తహసీల్దార్,సిఎస్డీటీలు సూచనలు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మదనపల్లె మండలంలో రేషన్ డీలర్లతో మండల తహసీల్దార్ కిశోర్ కుమార్ రెడ్డి,సిఎస్డీటీ ఫిరోజ్ లు సమావేశం నిర్వహించారు.బుధవారం స్టానిక మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో మండల తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పెండింగులో వున్న ఈకేవైసిని జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.65 సంవత్సరాలు పైబడిన వారికి 26 తేదీ నుండి 30 తేదీ వరకు ఇంటి వద్దకే నిత్యావసర సరకులు పంపిణీ చేయాలన్నారు.సిఎస్డిటి పిరోజ్ మాట్లాడుతూ ప్రతి డీలర్ ప్రభుత్వ నిబంధనలు మేరకు సకాలంలో లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ప్రజల ఆదరాభిమానాలు చురగొనాలన్నారు.అలాగే స్టోర్ నిర్వహణలో సమయ పాలన పాటించాలనిసూచించారు.అదేవిధంగా డీలర్లంతా విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించి మండలానికి జిల్లాలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం మదనపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ జూన్ నెలకు బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లను ప్రోత్సహిం చినందుకుగానుఅన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి శాలువ,పుష్ప గుచ్చంతో సన్మానం చేయడం జరిగింది.అలాగే రేషన్ డీలర్లు అభినందనలు తెలియ జేశారు. ఈసమావేశంలోడీలర్లుమౌలాలి,రఘు,కళాధర్,ఖాజా హుస్సేన్, సుధీర్ బాబు,ఇమామ్,మురళి,కిషోర్,క్రాంతి కుమార్ ,భాగ్యమ్మ,నయుం తాజ్,బేబీ,రవణమ్మ,సహనాజ్ బేగంలు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా జీతాలు అందని స్వీపర్లు ఆయాలు



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు ఆయాలకు నాలుగు నెలలుగా జీతాలు అందలేదు. గతంలో ప్రతినెల ఈ కార్మికులకు జీతాలు అందాయి అయితే నాలుగు నెలలుగా పాఠశాల యాజమాన్యాలు పట్టించుకోక పోవడం తో వారు ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖ ఉత్తర్వులు 108 మేర కు ఈ కార్మికులకు నెలకు 18 వేల రూపాయలు జీతభత్యాలు ఇవ్వాల్సి ఉంది. చాలీ చాలని జీతాలు ఇస్తుండడంతో వారి కుటుంబాలు అప్పులు పాలై రోడ్డును పడ్డారు. ఈ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ పై ఉంది. ఈ మేరకు ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నరసింహులు మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు.

# గాలివీడు ఎంపీడీవోగా చంద్రమౌళీశ్వర



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** గాలివీడు ఎంపీడీవోగా చంద్రమౌళీశ్వర బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో లక్కిరెడ్డిపల్లి మండలంలో ఏవోగాపనిచేస్తూబదిలీపై గాలివీడుకు వచ్చారూ. ప్రతినిత్యం ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# సీఎం నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా అనిక చౌదరి పుట్టిన రోజు వేడుకలు





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి కుమార్తె అనిక చౌదరి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా కేక్ కట్ చేసి మొదటి కేక్ ని తినిపించి మా చిట్టి తల్లికి చంద్రబాబు ఆశీస్సులు అందించడం మా కుటుంభానికి, మా పాపకి జీవితాంతం మరిచిపోని రోజు నేను, నా కుటుంబ సభ్యులం జన్మజన్మలకి నారా కుటుంబ సభ్యుల ఋణం తీర్చుకోలేనిది.నిజాయితీగా పార్టీని నమ్ముకున్న ఒక సామాన్య కార్యకర్తకి, వారి కుటుంభానికి పార్టీ పెద్దలు నారా చంద్రబాబునాయుడు,నారా లోకేష్ ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారో... నేనే మొదటి ఉదాహరణ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యానికి కట్టుబడి పనిచేస్తాం

### బిజెపి రాష్ట్ర ప్రతినిధి గోపాల్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్** : దేశంలో బిజెపి సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన చారిత్రాత్మకమని భవిష్యత్తులో 2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రతినిధి గోపాల్ రెడ్డి కొనియాడారు. బుధవారం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యకర్తల సమావేశం మోడీ పాలనలో నేడు దేశం అన్ని రంగాలలో నాలుగో స్థానం సాధించిందని రాబోయే రోజుల్లో దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా వికసిద్భారతిలో భాగంగా జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిగింది. అనంతరం బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లక్ష్యానికి కట్టుబడి చేస్తామని నాయకులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్డి కోట రామస్వామి, కొటాల మల్లి, యుగంధర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం విజయవం చేద్దాం

### తహశీల్దార్ శ్రీనివాసులు..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు తలపెట్టిన ప్రతిష్టాత్మకమైన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతనికి అధికార యంత్రాంగం సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసులు కోరారు. బుధవారం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓత్యాగరాజు,మెడికల్‌ఆఫీసర్‌అనుపమ,ఏపీవోఅంజనప్పలు మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం విజ యవంతం చేయడానికిఅధికారులతోపాటుప్రజలనుసైతంభాగస్వాములను చేసి యోగాంధ్ర ఆసనాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ, రెవెన్యూ, వైద్య, ఉపాధి అధికారులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**చిట్వేల్,మేజర్ న్యూస్:** మామిడికి కేజీకి 4రూపాయిల చొప్పున మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు.బుధవారం రాజుకుంటలో ఏ ఓ. సుధాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికి 4రూపా యిలచొప్పున మద్దతు ధర చెల్లించిఅందరి రైతులనుండిమామిడి తీసుకోవడానికి ఉధ్యానశాఖ చర్యలు తీసుకుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.రైతు సేవాకేంద్రం లో పనిచేయి చున్న విఏఏ, వి హెచ్ ఎ లవద్ద 1బి, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ సబ్మిట్ చేసి పర్మిట్ తీసుకోవాలని ఏ ఓ. సుధాకర్ సూసించారు.రైతులు భూసారపరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. అనంతరం రాజుకుంటలో సాగులో ఉన్న బొప్పాయి తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ శ్రీరామ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కలకడ,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిక అధికారిగా రాధిక ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో నేడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నందు అన్నమయ్య ఎస్సీ ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండకింద మనోహర్ లు మర్యాదపూర్వకంగా కలిసి దృశాలువ కప్పి బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు ,బండకింద మనోహర్ లు మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించి , జిల్లాలో వసతి గృహాలలో జరుగుతున్న మరమ్మతుల పనులను వేగవంతం చేసి నాణ్యమైన విద్యతోపాటు,మౌలిక వసతులను విద్యార్థులకు అందించాలని అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే కాంపొజేషన్ త్వరగా మంజూరు అయ్యేందుకు తమరు కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందరికీ వచ్చేందుకు కృషి చేయాలి డీడీ ని కోరడంతో అందుకు డిడి రాధిక జిల్లాలో నా పరిధిలో కి వచ్చేటు వంటిసమస్యలను నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపినట్లు వీరు తెలిపారు.



# మునగాకుతో సంపూర్ణ పోషకాలు లభిస్తాయి

### – మునగాకు వినియోగంతో థైరాయిడ్ దూరం – ఎస్.కె.ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ డాక్టర్ ఎస్.కే.బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
ఆయుర్వేద వైద్యంలో మునగాకుకు విశిష్ట స్థానం ఉందని,మునగాకు వివిధ పద్ధతుల్లో వినియోగించడం థైరాయిడ్ దూరం కావడంతోపాటు సంవృద్ధిగా క్యాల్షియం లభిస్తుందని ఎస్.కె ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ డాక్టర్ ఎస్.కే.బాషా పేర్కొన్నారు. బుధ వారం అయన తన క్లినిక్ నందు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం తో దీర్ఘకాలిక అనారోగ్యాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ఇందులో భాగంగా నేడు చాలా మంది ఆహార పద్ధతుల్లో వచ్చిన మార్పుల వలన థైరాయిడ్ సమస్యతో బాధపడు తున్నారని ఇందుకు మునగాకు దివ్యౌషధంగా పని చేస్తుందని సూచించారు.దీని వలన మానవ శరీర పనితీరులో హార్మోన్లపై ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. గొంతుభాగంలో ఉండే థైరా యిడ్ గ్రంథికి మేలు చేయాలంటే మునగాకును ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు.గొంతు భాగంలో వుండే థైరాయిడ్ గ్రంథి పనితీరులో తేడాల వల్ల థైరాయిడ్ సమస్య ఎదురవుతుందని,ఇందులో హైపో థైరాయిడిజం బారినపడే వారి సంఖ్య పెరుగుతోందని గుర్తు చేశారు.దీనిని అదుపులో



ఉంచాలంటే వైద్యులు సూచి ంచిన మేరకు ఆహారపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అల్లోపతి మం దులలో జీవితకాలం థైరాయిడుకు మందులు వాడాల్సి ఉంటుందని,ఆయుర్వేదంలో జాగ్రత్తలు పాటిస్తూ వైద్యులు సూచనల మేరకు వాడితే శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు.అందులో భాగంగా మునగాకుతో చేసే వంటకాలను,మునగాకుతో రొట్టెలు, తాలింపు, మున గాకు టీ వంటివి వారానికి మూడుసార్లైనా తీసుకోవాలని సూచిం చారు. మునగాకు రెండు గ్లాసుల నీటిలో బాగా ఉడికించి ఆ నీటిని వడగట్టి రోజూ గ్లాసుడు తీసుకుంటే థైరాయిడ్ సమస్య దరిచేరద న్నారు.పాలకన్నా అనేక రెట్లు ఎక్కువ క్యాల్షియం మునగాకు ద్వారా లభిస్తుందన్నారు.దీంతో ఎముకలు దృఢంగా మారడంతో పాటు ఎదిగే పిల్లలకు మంచిదని తెలిపారు.అంతే కాకుండా తమ వద్ద పలు రకాల మూలికలతో ప్రత్యేకంగా సంబంధిత వ్యాధి నయం కావడానికి మందులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.33 ఏళ్ల అనుభవంలో అనేక మంది రోగులకు వివిధ రకాల వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు.కిడ్నీలో రాళ్లు,థైరాయిడ్, స్త్రీలకు సంబంధించిన సమస్యలపైన, పిసిఓడి సమస్య, నరాల బలహీనత,సంతానం లేని వారికి, అల్సర్, గర్భ సంచి సమస్యతో పాటు ఎలాంటి సమస్య వున్నా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన వైద్యం అందించి నయం చేయడం జరుగుతుందని తెలిపారు. కావున దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడు తున్న వారు ఎస్.కె ఆయుర్వేదిక్ హెల్త్ సెంటరును సంప్రదించాలని డాక్టర్ ఎస్.కె.బాషా కోరారు.

## కలసికట్టుగా పార్టీ కోసం పని చేద్దాం : టిడిపి పరిశీలకుడు రెడ్డప్ప

**,తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :**
తంబళ్లపల్లె మండలం లో గురువారం నుండి మండలంలోని పంచాయతీల లో టిడిపి నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి అభిప్రాయ సేకరణ జరుగుతుందని తంబళ్లపల్లె మండల పరిశీలకుడు ఎం. రెడ్డప్ప విలేకరులకు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోగోపిదిన్నె,కొటాల, జుంజురపెంట, పరస తోపు, తం బళ్లపల్లె పంచాయితీల టిడిపి నాయ కులతో విడి విడిగాసమీక్షనిర్వ హిం చారు. ఈసందర్భంగాతెలుగు దేశం పార్టీకుటుంబ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం నాయకులతోపాటు కార్య కర్తలు కృషి



చేశారనిఈపార్టీ అభిప్రాయ సేకరణ క్షేత్ర స్థాయిలో జరిగితే బాగుం టుందని సూచిం చారు.వారి కోరికమేరకు పరిశీలకులురెడ్డప్పగు రువారంనుండి క్షేత్రస్థాయిలోటిడిపినాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ తో పాటు స్థాని కంగా గల సమస్యల ను గుర్తి ంచే వీలు ఉంటు ందని ఈ క్షేత్ర స్థాయి పర్యటనకు ప్రతి ఒక్కటీడీపీ కుటుంబసభ్యుడు సహక రించాలని ఆయనకోరారు.ఈ సమీక్ష లోరాజు, రామకృష్ణారెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664